


**శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమం**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 15 జూన్ , 2026 | పేజీలు : 03




## రోడ్డు నిండా నీళ్లు....

# ప్రయాణం బంద్



### అధ్వాన్నంగా వావిలికోల్- వడ్డెరగూడెం రోడ్డు... కానరాని కాంట్రాక్టర్ చొరవ చూపని ప్రజా ప్రతినిధులు

### ఇంకెన్నాళ్లీ నిరీక్షణ...?

**ప్రజాపక్షం/డిండి:** చినుకు పడితే చిత్తడిగా మారి మరింత వానోస్తే రోడ్డుపై మడుగులను తలపించేలా శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి నీరు నిలిచి ప్రజలు ఆ రహదారి గుండా వెళ్ళాలంటే ప్రాణ సంకటంగా మారింది. ఈ ఊరికి వెళ్లాలంటే ప్రజలు నరకయాతన పడుతున్నారు. వర్షాల తాకిడికి, రోడ్లన్నీ బురద మయమై, కంకర పూర్తిగా కొట్టుకు పోయి రోడ్డుపై మడుగులు ఏర్పడి రాకపోకలకు వీలు లేకుండా అద్వాన్నంగా మారింది. కాంట్రాక్టర్ కంకర పరిచి మరళ దిక్కు కూడా చూడకుండా ముఖం చాటేసారు. గ్రామస్తులు నిత్యం రోడ్డుపై అవస్థలు పడుతుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇక ఆ గ్రామ ప్రజలు హైదరాబాద్‌లో ఉండి వారు సొంత ఊరికి రావాలంటే పండగైనా, అవసరాలకైనా తమ ఊరికి పోవాలన్నా కష్టాలు తప్పడం లేదని వాపో తున్నారు. ఈ రోడ్డు మీదుగా వడ్డెరగూడెం., బ్రాహ్మణ పల్లి తండాకు, బ్రహ్మణపల్లి వెళ్లే మార్గం కావడంతో వాహనదారుల పరిస్థితి వర్ణాణాతీతం కంకర పరిచి సంవత్సరం కావస్తున్నా సదరు కాంట్రాక్టర్ కనికరించ కపోగా, ప్రజా ప్రతినిధులు మాకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సమస్య మాది కాదుకదా అనే చందంగా వ్యవహరిస్తున్నారు. గతంలో సైతం వడ్డెర గూడెం ప్రజలు, యువకులు, మహిళులు ఓర్సు ముత్యాలు ఆధ్వర్యంలో రోడ్డుపై పలు మార్లు నిరసన వ్యక్తం చేశారని, ఎన్నో మార్లు పత్రికల్లో వార్తలు ప్రచురితమైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తుందన్నారు. సమస్యను పట్టించుకో వడం లేదని ఎన్నికలప్పుడు ఎన్నో చెప్పి ఓట్లు వేయించుకున్నారే తప్ప రోడ్డును మాత్రం బాగు చేయడం లేదని గ్రామస్తులు వాపోతు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించక పోతే ప్రత్యక్ష ఆందోళన చేసేందుకు వెనుకా డబోమని గ్రామస్తులు వాహనదారులు హెచ్చరిస్తున్నారు.

**స్థానిక ఎంఎల్ఏ స్పందించి పరిష్కారం చూపాలి...**

మా గ్రామానికి బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని రోడ్డుపై వెళ్లాలంటే ఎన్నో అవస్థలు పడాల్సి వస్తుందని స్థానిక ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ స్పందించి ఇకనైనా సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం హాస్యాస్పదం... ముత్యాలు**



డిండి మండలంలోని వావిలికోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డెరగూడెం గ్రామానికి బిటి రోడ్డు నిర్మించాలని కంకర పరిచి, బిటి వేయడం మరిచారని దీనివల్ల ప్రజలు, వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగి ఎంతో మంది వాహనదారులు కిందపడి గాయాల పాలయ్యారని వానోస్తే మడుగుల మాదిరిగా నీళ్లు నిండి అవస్థలు పడుతున్నా స్పందించడం లేదని, నిరసన వ్యక్తం చేసి, పత్రికల్లో వార్తలు ప్రచురితంమైనా సంబందిత అధికారులు, కాంట్రాక్టర్, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం హాస్యాస్పదం అని బిఆర్ఎస్ వడ్డెరగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వడ్డెరగూడెం, బ్రహ్మణపల్లి, బ్రహ్మణపల్లి తండా ప్రజల ప్రధాన రహదారి అయిన వడ్డెరగూడెం రహదారిని బీటి రోడ్డుగా మార్చేందుకు స్థానిక ఎంఎల్ఏ బాలునాయక్ చొరవ చూపి వీలైనంత త్వరగా బిటి రోడ్డు నిర్మాణం చేపట్టేలా అధికారులను ఆదేశించాలని ముత్యాలు కోరారు.

## అంబులెన్స్‌లోనే ప్రసవం

### తల్లి,శిశువు క్షేమం



**ప్రజాపక్షం/నకిరేకల్:** మండ లంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన మేరీ (23) అనే గర్భి ణికి పురిటి నొప్పులు రావ డంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న శాలిగౌరారం 108 సిబ్బంది ఈఎంటీ హేమంత్, పైలట్ యాదగిరి వెంటనే స్పందించి గ్రామానికి చేరుకుని గర్భిణిని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే మార్గమధ్యలో పెర్కకొం డారం గ్రామం సమీపంలో గర్భిణికి తీవ్ర పురిటి నొప్పులు రావ డంతో అంబులెన్స్‌లోనే ప్రసవం నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్ప డింది. ఈ క్రమంలో ఈఎంటీ హేమంత్, పైలట్ యాదగిరి ఈఆర్ సీపీ వైద్యుల సూచనల మేరకు చాకచక్యంగా వ్యవహరించి సురక్షి తంగా ప్రసవం నిర్వహించారు.గర్భిణి పండం టి మగబిడ్డకు జన్మ నిచ్చింది.తల్లి, శిశువు ఇద్దరూ క్షేమంగా ఉండటంతో అనంతరం వారిని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిం చారు. అత్యవసర పరిస్థితిలో సమయస్ఫూర్తితో స్పందించి తల్లీబిడ్డ లను కాపాడిన 108 సిబ్బంది హేమంత్,యాదగిరిని వైద్యాధికా రులు, ఉన్నతాధికారులు, స్థానిక ప్రజలు అభినందించారు.108 సిబ్బంది సేవాభావం మరోసారి ప్రశంసలు అందుకుంది.

## కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా గూడ రవిగౌడ్



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటి నియా మకం ఆదివారం జరిగింది. గ్రామశాఖ అధ్యక్షుడిగా గూడ రవి గౌడ్, ఉపాధ్యక్షులుగా జంపాల సోమన్న, యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడిగా బాలుగౌడ్, ఉపాధ్యాక్షులుగా నాగిగౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కళ్లెం పున్నమ్మలు నియమితులైయ్యారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా నియమితులైన గూడ రవిగౌడ్ మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు, ప్రత్యేకంగా ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్ర మంలో మాజీ సర్పంచ్ ఉపేందర్‌గౌడ్, వెంకన్న పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ ఆహ్వానం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల కేంద్రంలో 16న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ఆదివారం విగ్రహా ఆవిష్కరణ ఆహ్వాన కరపత్రాలను డా. బిఆర్ అంబేద్కర్ యువజన సం ఘం, డా. బాబు జగ్జీవన్‌రామ్ బహుజన సంఘం, అన్నెపర్తి యువజన సం ఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ విగ్రహా ఆవిష్కరణ కార్యక్ర మానికి ప్రజా ప్రతినిధులు, మేధావులు, విద్యావంతులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు విజయవంతం చేయాలని కోరారు.



## ఐలమ్మ మృతి తీరని లోటు

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** కోలాట బృందం నాయకురాలు ఉల్లెంగల ఐలమ్మ మృతి తీరని లోటు అని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ అన్నారు. ఆయన ఆదివారం మోటకొండూర్ మండలంలోని తేర్యాలలో ఐలమ్మ దశదిన కర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి విప్లవ జోహార్‌లు తెలిపారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ కోలాట బృందం నాయకురాలు కళాకారునిగా ఐలమ్మ, ఆలేరు నియోజక వర్గంలోని గ్రామ గ్రామాన ఆమే ప్రదర్శించిన కోలాటం ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకోవడంతో పాటు మంచి గుర్తింపు పొందినదని అన్నారు. ఆమే బాల్యం నుండి విప్లవ బావజాలం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పోంది సిపిఐలో తన పాటలతో ప్రజలను చైతన్య పరిచేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైలారం సత్తయ్య, ఆత్మకూరు (ఎం) మండలం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్, బాలయ్య, కృష్ణ, మల్లేష్, యాదగిరి, కోలాటం బృందం సభ్యులు చింతల రమ, నాగమణి, లక్ష్మి, మణెమ్మ, జ్యోతి, రాములమ్మ, లావణ్య, మనీషా తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెం సర్పంచ్‌ను సన్మానించిన మిత్రులు

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రంలోని కొల్లు పాపయ్యచౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985/86 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఇటీవల నడిగూడెం సర్పంచ్‌గా ఎన్నికైన మిత్రుడు దున్న శ్రీనివాస్ ను ఆదివారం మార్యదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చదువుకున్న పాఠశాలలో చదువుకొని మాకు పరిచయం ఉన్న వ్యక్తి నడిగూడెం సర్పంచ్‌గా ఎన్నిక కావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంపాల శ్రీనివాస్, ఎం. సందీప్‌కుమార్, దారా వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి, గులాం మహ్మద్, జానీ, మరియమ్మ పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని కృషి, పట్టుదలతో చదువుకుంటూ ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పోరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన హాజరై పురస్కారాలను అందజేసి మాట్లాడారు. విద్యే సమాజ అభివృద్ధికి మూలాధారమన్నారు. నేటి విద్యార్థులే రేపటి భారత దేశ భవిష్యత్తని తెలిపారు. పెరిక కుల కార్పోరేషన్ విధివిధానాలు పూర్తికాగానే ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు చేయూతను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ మిన్నా శివరామకృష్ణ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలంటే క్రమశిక్షణ, అంకిత భావం అవసరమన్నారు. తల్లిదండ్రులు పిల్లల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్, సిబిఎస్ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు పురస్కారాలు, మెమోంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులను కూడా అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు, కార్యదర్శి పాయిలి వెంకటనారాయణ, నాయకులు గుండా కృష్ణ, యర్రంశెట్టి సైదయ్య, కీత సుధాకర్, తిపిరిశెట్టి రాజు, బందు వీరయ్య, తొగరు మల్లికార్జున్ పాల్గొన్నారు.

## 'మార్కెండేయ' సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/చండూరు:** జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవంను పురష్కరించుకొని ఆదివారం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో రివర్ నిమ్స్ ఆస్పిటల్ సహకారంతో మార్కెండేయ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు.ఈ రక్తదాన శిభిరంలో పలువురు యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పలువురు యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం రక్తదాతలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 7వార్డు కౌన్సిలర్ కోడి సుష్మావెంకన్న, పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న , అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య , కోడి గిరిబాబు , పున్న ధర్మేందర్ , గంజి శ్రీనివాసులు , నగేష్ , గంజి వెంకటేశం , కారింగు రాంమూర్తి, పన్నాల లింగయ్య యాదవ్, ఇరిగి వెంకన్న, గంజి గంగాధర్ పాల్గొన్నారు.

## మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థకు జీవంపోస్తే సహించం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మళ్లీ పటేల్, పట్వారి వ్యవస్థకు జీవంపోస్తే సహించేది లేదని భూమి శిస్తు తెస్తే కాంగ్రెస్ పార్టీ మనుగడ సాగించడం కష్టమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి.జహంగీర్ హెచ్చరించారు. ఆదివారం పోచంపల్లి సీపీఎం మండల కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆనాడు కమ్యూనిస్టులు, పేద రైతాంగం, ప్రజలందరూ కలిసి పోరాడిన ఫలితంగా 1984 జనవరి 6న పటేల్, పట్వారి వ్యవస్థను మరియు భూమి చేస్తున్న ఎన్టీరామారావు రద్దు చేశారని తెలిపారు. మళ్లీ పాత విధానాన్ని తీసుకురావడానికి కసరత్తు చేస్తున్నట్లు స్వయంగా రెవెన్యూ శాఖ మంత్రి ఇటీవల ఖమ్మం పర్యటనలో బయటపెట్టాడని అన్నారు. దీనితో రైతుల్లో ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. వ్యతిరేక విధానాలపై సీపీఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా క్రికెట్ పోటీలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ గాంధీ స్టేడియంలో జరుగుతున్న చైర్మన్ కప్ క్రికెట్ పోటీలు ప్రశాంతంగా సాగుతున్నాయి. ఆదివారం జరిగిన మిర్యాలగూడ గ్రీన్ స్టార్, నేరేడుచర్ల సిసి జట్ల మధ్య జరిగింది. పోటీలో గ్రీన్ స్టార్ మిర్యాలగూడ విజయం సాధించింది. తరువాత జరిగిన పోటీనీ కల్లాల్వాడ మిర్యాలగూడ ఎస్ 3ఎఫ్ మిర్యాలగూడ మ్యాచ్ ను 46వ వార్డు కౌన్సిలర్ బంటు శ్రీనివాస్, యంగ్ క్రికెటర్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్ఎస్వి శ్రీనివాస్ సీనియర్ క్రికెటర్ అతీఫ్ లు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. టోర్నమెంట్ మొదటి బహుమతి విజేతలకు ఒక లక్ష రూపాయలు మునిసిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, ద్వితీయ బహుమతి విజేతలకు 50వేల రూపాయలు వర్షిత హాస్పిటల్ యాజమాన్యం కూటాల రాంబాబు అందజేయనున్నట్లు నిర్వాహకులు మహమూద్, మునీర్, పర్వేజ్, రాజశేఖర్, హాఫీజ్, వసి, శేఖర్, జానీ తెలిపారు. సహకరిస్తున్న ఈ టోర్నమెంట్ కు చిలుకూరి బాలు సహకరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.

## జూనియర్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జూనియర్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కన్నెబోయిన వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో జూనియర్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి గుడపూరి లక్ష్మణ్ అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో ప్రధాన కార్యదర్శిగా కుర్ర కృష్ణ కాంత్ నాయక్, కోశాధికారిగా అడావత్ చినవెంకన్నలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జానకి రామ్‌రెడ్డి, వెంకటరత్నం, సంయుక్త కార్యదర్శులుగా పులి శ్రీనివాస్ గౌడ్, నామ రత్నకుమార్లు ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మిర్యాలగూడ మండల విద్యాధికారి ధీరావత్ ధర్మానాయక్, సమగ్ర శిక్ష జిల్లా గణాంక అధికారి మాలోత్ బాలాజీ నాయక్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో అడావత్ చిన వెంకన్న, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, మునిర్, వడ్డే రాజు, సుధాకర్, నరేందర్ గౌడ్, నాగేశ్వరరావు, మట్టా రెడ్డి, సైదులు, మల్లయ్య, ఇద్దయ్య, రాజీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో తీసిన గుంతలను పూడ్చాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో తీసిన గుంతలను వెంటనే పూడ్చాలని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని 24వ వార్డు సీతారాంపురంలో సిపిఎం పట్టణ కమిటి సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో కొత్తగా వేసిన రోడ్లను సైతం వదలకుండా ఇష్టానుసారం పగులగొట్టి పైపులు వేసిన గుత్తేదారులు దానిపై కొత్త రోడ్డు వేయకుండా వెళ్లిపోయారని ఆరోపించారు. నెలలు గడుస్తున్నా ఇంత వరకు ఎవరూ స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. రోడ్లను పగులగొట్టి గుంతలుగా మార్చడంతో నిత్యం అనేకమంది వృద్ధులు, పిల్లలు, వాహనదారులు గుంతలలో పడి కాళ్లు, చేతులు, తలకాయలు పగులగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కొత్త రోడ్లను నిర్మాణం చేపట్టి పట్టణ ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని లేనియెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పట్టణ కమిటి సభ్యులు మామిడి పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కప్పల సత్యం, షేక్ జహంగీర్, మాదగోని మల్లేష్, వట్టె ఎర్రయ్య, రాణి, జయమ్మ, శశిరేఖ, భాగ్యమ్మ పాల్గొన్నారు.



## శైవ క్షేత్ర ఆలయాల అభివృద్ధికి ట్రస్ట్ కృషి అభినందనీయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆంధ్రప్రదేశ్ పల్నాడు ప్రాంతంలో ఉన్న చారిత్రక ప్రాధాన్యత కలిగిన పుణ్యక్షేత్రాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ఆలయ కమిటీలు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని గురజాల మాజీ ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవనంలో ఆదివారం నూకల చారిటబుల్ వేదికగా బీసీ జేఏసీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండల పరిధిలోని గామాలపాడు గ్రామంలో గల నాయకురాలు నాగమ్మ ప్రాంగణంలో పల్నాడు శ్రీ మహా శైవ క్షేత్రం నిర్మాణ శంకుస్థాపన మహోత్సవానికి జంగా కృష్ణమూర్తిని ఆహ్వానించేందుకు బీసీ నాయకులు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన చర్చలో జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ మాట్లాడుతూ జూలై 4 శనివారం ఉదయం 10:08 నిమిషాలకు, ధనిష్ఠ నక్షత్రయుక్త సింహ లగ్న పుష్కరాంశము శుభ ముహూర్తాన ఈ క్షేత్ర శంకుస్థాపన పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. వైభవంగా జరగబోయే ఈ వేడుకకు భక్తులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు దాసరాజు జయరాజు, మురళి యాదవ్, మహేష్ గౌడ్, లక్ష్మణ్, గురూజీ, హనుమయ్య నాయుడు, సురేష్, మహేష్ యాదవ్, వెన్నెల ఎంకన్న, జంగా లక్ష్మణ్, పుట్టపాక శ్రీను, కోటయ్య, రాచయ్య గురూజీ, నంద్యాల శ్రీనివాసులు, భూపతి, శ్రీ దుర్గ, మీనాక్షి, శ్రీలక్ష్మి , ఉమా, సుజాత, శ్రీదేవి, పద్మ, నలిని, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి , శ్వేతా, స్వాతి, ఇందిరా, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# హరికిషన్‌కు 'బాలిక చైతన్యశ్రీ బిరుదు'

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** తుంగతుర్తి మండల కేంద్రా నికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ యర్ర హరికిషన్‌కు బాలిక చైతన్యశ్రీ బిరుదుకు ఎంపికయ్యారు. తెలుగు కళారత్నాలు సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ శ్రీకాకుళం వారు సంయుక్తంగా బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఆన్‌లైన్ పోటీలలో పాల్గొని బాలికే జగతిలో బంగారు భవిత అనే శీర్షికతో చక్కని సీస పద్యం రాసినందుకు ఆయనకు ఈ బిరుదుతోపాటు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఉపాధ్యాయ సంఘాలు, మేధావులు, కవులు, కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డును బాగు చేసుకున్న యువకులు



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల పరిధిలోని ఎక్లాస్ ఖాన్‌పేట తండా నుండి ఎక్లాస్‌ఖాన్ పేట గ్రామానికి వెళ్లే రహదారి గుంతలతో పాదచారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తున్న పరిస్థితిని గమనించిన తండా యువకులు శ్రమదానం చేసి కంకరతో గుంతలను పూడ్చి ఆదివారం రోడ్డును బాగు చేసుకున్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు గోపిరాథోడ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు మార్గాన్ని బాగు చేయించాలని కోరారు. అసలు వర్షకాలం పాఠశాలలు కళాశాలలు పునఃప్రారంభం అవుతున్న పరిస్థితులలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని తండా యువకులు కోరుతున్నారు. యూత్ సభ్యులు లావుద్యా పవన్, కళ్యాణ్, సాయి, కిరణ్‌సాయి, సైదానాయక్ పాల్గొన్నారు.

# సైకిల్ బహుకరణ

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి పాఠశాలలో చేరే విద్యార్థిని విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి సైకిళ్ల బహుమానము ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం ఆయనకు ప్రకటన చేస్తూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పుస్తకాలు యూనిఫారమ్స్‌తో పాటు తన వంతు సహకారంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో ఏ తరగతిలోనైనా చేరిన విద్యార్థులకు సైకిళ్ళు బహుమానంగా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని పల్లె పహాడ్ ఇటీవల మరణించిన మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి తల్లి సోక్కుల యశోదమ్మ కుటుంబాన్ని ఆదివారం ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శించారు. సోక్కుల మోహన్ రెడ్డితో మాట్లాడి,వారి కుటుంబానికి ప్రగాడసానుభూతిని తెలిపారు. ఆయన వెంట ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య, కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్, దేవరుప్పల ఐలయ్య, రాజారామ్ నాయక్, జాగిల్ల పురం సత్యనారాయణ, లయన్ చెన్న కిష్టయ్య, గురు శ్రీశైలం, సుగ్రీవ చారి తదితరులు పాల్గొన్నారు.



# గౌడ విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గౌడ విద్యార్థులు ఎంతోమంది చదువులో ప్రతిభ కనబరిచినప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇబ్బందులు పడుతున్నందున వారి అభ్యున్నతి కోసం పాటుపడాల్సిన అవసరం గౌడ కమ్యూనిటీపై ఉందని గౌడ సంఘం నేత బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తండు సైదులు గౌడ్ అన్నారు.ఆదివారం పట్టణంలోని గౌడ హాస్టల్లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గౌడ విద్యార్థులు నల్లగొండలోని పలు కళాశాలలో చదువుతూ ప్రైవేట్ హాస్టల్లో డబ్బులు చెల్లించడానికి ఇబ్బందులు పడుతున్నందున గౌడ్ హాస్టల్లోనే సౌకర్యాలు కల్పించే విధంగా అందరం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా వెనుకబడ్డ టువంటి గౌడ కమ్యూనిటీ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే అభివృద్ధి చెందిన వారు వారికి సాయం చేసే విధంగా ముందుకు సాగాలని కోరారు. సుంకరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇప్పటి వరకు పని చేసినటువంటి పాత కమిటీ తోపాటు సొంతంగా సుంకరి వెంకటేశ్వర్లు రూ.5.76 లక్షలు ఖర్చుచేసి హాస్టల్ ను అభివృద్ధి పరిచినందుకు ప్రత్యేకంగా అభివృద్ధి పరిచినందుకు అభినందించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు రాజయ్య గౌడ్,సోమగాని శంకర్ గౌడ్,సుంకరి వెంకటేశ్వర్లు గౌడ్,చెరుకు మల్లికార్జున్ గౌడ్,మారయ్య,సుంకరి మల్లేష్, పాలకూరి యాదయ్య,నకిరేకంటి సైదులు, కొప్పు కృష్ణయ్య,ఏర్పుల శంకర్,కొండ జానయ్య, అయితే గోని జనార్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

# నిందితుడు ఎండి గౌస్‌ను కఠినంగా శిక్షించాలి



**ప్రజాపక్షం/కోదాడ:** ఖమ్మంలో మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టి అనంతరం భవనంపై నుంచి కిందికి తోసేసిన ఎండి గౌస్‌ను తక్షణమే కఠినంగా శిక్షించాలని కోదాడ రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో రజక సంఘం నాయకులు అత్యవసరంగా సమావేశమై బాలికపై జరిగిన అమానుష ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన సదరు బాలికపై ఇంతటి దారుణానికి ఒడిగట్టడం దారుణమన్నారు. ప్రస్తుత ఆసుపత్రిలో ప్రాణపాయ స్థితిలో చికిత్స పొందుతున్న ఆ చిన్నారిని రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే పరామర్శించాలని కోరారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, వారికి న్యాయం జరిగేంత వరకు రజక సంఘం పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రజక సంఘం నాయకులు పిల్లుట్ల కృష్ణయ్య, సట్టు నాగేశ్వరరావు, దాచేపల్లి స్వామి, పిల్లుట్ల శ్రీను, సట్టు యల్లయ్య, వీరయ్య, కోటయ్య, రేపాకుల రాంబాబు, నాగేంద్ర, లింగయ్య, శేఖర్ పాల్గొన్నారు.

# సాయి సన్నిధి నవదశమ వార్షికోత్సవము



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల కేంద్రంలో సాయి నాథుడు కొలువుదీరి 19 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సాయినాధుని 19వ నవదశమ వార్షికోత్సవాలు నేటి నుండి మూడు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో, కన్నులపండువగా జరుగనున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ తెలిపారు. నేడు మంగళవాయిద్యసంఘోషణ, వేదస్వస్తి, గోపూజ, భూతబలి, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, మంగళవారం గ్న్యాంతపూజలు, వాస్తుపూజతో పాటు వివిధ కార్యక్రమాలు, బుధవారం వృక్షకల్యాణం, భ్రమరంబ మల్లికార్జున స్వామివారి కల్యాణ మహోత్సవం కార్యక్రమాలు ఉంటాయని ధనుంజయ తెలిపారు. సాయంత్రం చింతపల్లి పురవీధులలో భ్రమరంబ మల్లికార్జున స్వామి, సాయినాథుని ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరుగనున్నట్లు ఆలయకమిటీ తెలిపింది. భక్తుల అధిక సంఖ్య లో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయల కమిటీ కోరింది. భక్తులకు ఇబ్బందుల కలుగకుండా ఏర్పాట్లు చేసినట్టు ఆలయకమిటీ తెలిపింది.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఈ నెల 20,21,22 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర నాయకులు బొజ్జ చిన్న వెంకులు,సీనియర్ నాయకులు సిరిపంగి రాములు పిలుపునిచ్చారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలోని నర్రా రాఘవరెడ్డి భవన్లో ఆమహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూన్ 20న మధ్యాహ్నం 2 గంటలకు మహబూబ్‌నగర్‌లో భారీ బహిరంగ సభతో పాటు ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈసభకు ముఖ్య అతిథులుగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్,మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం,వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్,కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ,రాజ్యసభ సభ్యుడు శివదాసన్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య,మండల కార్యదర్శులు మర్రి వెంకటయ్య,ఇటికల సురేందర్,మక్క బుచ్చిరాములు,సీఐటీయూ జిల్లా నాయకుడు ఒంటెపాక వెంకటేశ్వర్లు,కేవీపీఎస్ జిల్లా నాయకుడు ఒంటెపాక కృష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు మర్రి ఐక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్త

**ప్రజాపక్షం/నడిగూడెం:** రెండు రోజులు భారీ వర్షాల కారణంగా ప్రజలు జాగ్రత్త వహించాలని ఎస్ఐ అజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడుగులు పడే అవకాశం ఉందని, చెట్ల కొమ్మలు ఇరిగే ప్రమాదం ఉందని అన్నారు. పాత ఇండ్ల గోడలు భారీ వర్షం వల్ల బలహీనమై గోడలు కూలిపోయే అవకాశం ఉందని వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. పాత ఇండ్లలో ఉండకుండా బంధువుల ఇంట్లకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు తెగిని వైర్లు ముట్టుకోవద్దని సూచించారు. తెగిన వైర్లు మీ దృష్టికి వస్తే విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. వరద నీటిలో నడవడం, బండి నడపడం వంటివి చేయవద్దని, రహదారి కింద మ్యానుహోల్, కరెంట్ వైర్ ఉండవచ్చని జాగ్రత్త వహించాలని కోరారు.

# వెంకన్నకు వీరేశం అభినందనలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా వరుసగా రెండోసారి ఎన్నికైన చలకాని వెంకట్ యాదవ్ కు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందనలు తెలిపారు.ఆదివారం నిర్వహించిన విజయోత్సవ సభలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, న్యాయవ్యవస్థ బలోపేతానికి ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పూజార్ల శంబయ్య, న్యాయవాదులు హఫీజ్,కొండయదగిరి, నోముల మనోహర్,నోముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ డ్రైవింగ్‌తో యువకుడి మృతి



**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** రాష్ డ్రైవింగ్ కారణంగా యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం నేరేడు గొమ్ము మండలం వైజాగ్ కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ ఎల్బినగర్‌లోని శ్రీకర్ ప్రింటర్స్ లో సెల్ఫ్ డ్రైవర్‌గా పనిచేస్తున్న పిసాటి అరవింద్‌రెడ్డి తన స్నేహితులైన సాయివరుణ్, ఎరుకల రఘురాంగౌడ్, వీరమల్ల సాయిరాం, ఎరుకల కార్తీక్‌గౌడ్‌లతో కలిసి ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో హైదరాబాద్ నుండి మహీంద్రా థార్ టిఎస్07జెఎల్1118 వాహనంలో వైజాగ్ కాలనీకి చేరుకున్నారు. ఈ క్రమంలో థార్ వాహనాన్ని నడుపుతున్న సాయివరుణ్ రాష్ డ్రైవింగ్ చేయడం తో వాహనంలో ఉన్న అరవింద్‌రెడ్డి కింద పడగా థార్ వాహనం ఒక్కసారిగా అరవింద్‌రెడ్డిపై పడడంతో అరవింద్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి మానస ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ నాగేంద్ర బాబు తెలిపారు.

# ఒకటో తేదీన జీతాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** ఆశా వర్కర్లకు ప్రతి నెల ఒకటో తేదీన పారితోషికాలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఎదుళ్ల సునీత డిమాండ్ చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీన వచ్చేలా చూడాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో నాంపల్లి సర్పంచ్ నక్క చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని,అదే విధంగా 2022 నుంచి 2025 వరకు లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు ఇంతవరకు చెల్లించలేదని,తక్షణమే పెండింగ్ డబ్బులు చెల్లించాలని కోరారు. ఆశా వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యురాలు కోరె లలిత,ఎదుళ్ల కవిత పాల్గొన్నారు.

